


దేవరకొండ ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, పక్కన బీఆర్ఎస్ అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్, వేదికపై మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, యాదాద్రి భువనగిరి జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు బిల్యానాయక్ తదితరులు

# దేవరకొండ గులాబీమయం

**సీఎం కేసీఆర్ సభకు భారీగా తరలివచ్చిన జనం**

**ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్**



సభ వద్ద గిరిజన మహిళల సంతోషం



సభ వద్దకు వాహనాల్లో చేరుకున్న జనం

దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులతో మంగళ వారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ గులాబీమయమైంది. ఊహించని రీతిలో తండోపతండాలుగా స్వచ్ఛందంగా వచ్చిన వారితో పట్టణంలో ఎటుచూసినా గులాబీ శ్రేణులే దర్శనమిచ్చాయి. సభకు యువత, మహిళలు, వృద్ధులు, రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సీఎం కేసీఆర్ ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కావాలని, రవీంద్రకుమార్ మళ్లీ ఎమ్మెల్యేగా గెలువాలన్న అరుపులు, కేకలతో సభా ప్రాంగణం దద్దరిల్లింది.

–దేవరకొండ, అక్టోబర్ 31






సభా ప్రాంగణానికి తరలివస్తున్న ప్రజలు



సీఎం కేసీఆర్ ప్రసంగానికి జేజేలు పలుకుతున్న ప్రజలు




దేవరకొండలో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన జన సందోహం



సభలో జోష్